మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :100 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 06-09-2024 పేజీలు :4 వెల : 2రూ

## ఏఐ విప్లవానికి హైదరాబాద్ రెడీ!



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో భవిష్యత్తుకు బలమైన పునాది వేయనున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇప్పటికే అందుకు అవసరమైన చాలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఏఐపై తమ ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదన్నారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో కృత్రిమ మేధపై నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సులో గురువారం తొలిరోజు ముఖ్యమంత్రి పాల్గొన్నారు. రాష్ట్రంలో ఏఐకి సంబంధించి 25 అంశాలతో రూపొందించిన రోడ్ మ్యాప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, దేశంలో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు హైదరాబాద్ తరహాలో మరే నగరమూ సిద్ధంగా లేదన్నారు. పరిశ్రమల ఏర్పాటులో ఉన్న సవాళ్లను స్వీకరించడమే కాకుండా ఆయా రంగాలకు భవిష్యత్తును సృష్టిస్తామని చెప్పారు. నాస్కామ్ భాగస్వామ్యంతో చేపడుతున్న తెలంగాణ ఏఐ మిషన్(టీ-ఏఐఎం) ద్వారా రాష్ట్రంలో కృత్రిమ మేధఫ్రేమ్‌వర్క్‌ను అమలు చేస్తామన్నారు. కృత్రిమ మేధరంగంలోని నిపుణులతో కలిసి ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్తామని ప్రకటించారు. హైదరాబాద్‌ను కృత్రిమ మే?ధ కేంద్రంగా తీర్చదిద్దబోతున్నామనేందుకు ఈ సదస్సే నిదర్శనమని చెప్పారు. ముచ్చర్లలో నిర్మించబోయే భవిష్య నగరాన్ని గొప్ప ఏఐ హబ్‌గా తీర్చిదిద్దే సంకల్పంలో అందరూ భాగస్వాములు కావాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

భవిష్య నగరం అందరికీ స్వాగతం పలుకుతోందన్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానం వచ్చినపుడల్లా కొంత భయం నెలకొనడం సహజమేనని, అది మన జీవితాన్ని మెరుగు పరుస్తుందా? లేక ఉద్యోగాలు పోతాయా? అనే భయాలు తలెత్తుతాయని చెప్పారు. కృత్రిమ మేధ ప్రపంచ సాంకేతిక రంగంలో ఇప్పటివరకు వచ్చిన అత్యుత్తమ ఆవిష్కరణ అన్నారు. గతంలో వచ్చిన పారిశ్రామిక విప్లవాన్ని భారతదేశం అందిపుచ్చుకోలేక పోయిందని, కొత్తగా వచ్చిన ఏఐ విప్లవాన్ని అయినా అందుకోవడానికి దేశం సిద్ధంగా ఉంటే అందుకు నాయకత్వం వహించడానికి హైదరాబాద్ సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఈ సదస్సుతో ఏఐ ఆవిష్కరణల్లో సరికొత్త ప్రమాణాలను సృష్టించేందుకు హైదరాబాద్ తన సన్నద్ధతను ప్రకటించిందని చెప్పారు.

టెలివిజన్, కంప్యూటర్లు, ఇంటర్నెట్, మొబైల్ ఫోన్‌లను చూడడం మనతరం చేసుకున్న అదృష్టమని వ్యాఖ్యానించారు. కరెంటు బల్బు, టీవీ, కెమెరా, కంప్యూటర్ ఇవన్నీ ప్రపంచ గతిని మార్చడంలో కీలకపాత్ర పోషించాయని చెప్పారు. రైలు ఇంజిన్, విమానం ఆవిష్కరణలతో ప్రపంచ స్వరూపమే మారిపోయిందన్నారు. సాంకేతిక, ఆవిష్కరణ లేకుండా సమాజంలో ఏ మార్పు జరగదని చెప్పారు. ఏఐ సదస్సులో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను రేవంత్‌రెడ్డి సందర్శించారు. సదస్సులో పాల్గొనడానికి వచ్చిన యొట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సొల్యూషన్స్ ఎల్‌ఎల్‌పి సీఈవో సునీల్‌గుప్తా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు.

హైదరాబాద్‌లో జీపీయూ ఆధారిత ఏఐ క్లౌడ్ ఏర్పాటులో భాగస్వామ్యంపై చర్చించారు. ఐబిఎం వైస్ ప్రెసిడెంట్ డానియల్ కాంబ్, జె-పిఏయల్ గ్లోబల్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ ఇక్బాల్‌సింగ్ దలివాల్ కూడా రేవంత్‌తో భేటీ అయ్యారు. కృత్రిమ మేధలో భవిష్యత్తు అవకాశాలు, కొత్త ఆవిష్కరణలు, ఏఐ రంగం అభివృద్ధిపై చర్చించారు. అందరికోసం కృత్రిమ మేధ అంశంపై అంతర్జాతీయ సదస్సు హైదరాబాద్‌లో నిర్వహించడం ఇదే తొలిసారి. వివిధ దేశాల నుంచి రెండు వేల మంది ప్రతినిధులు హాజరవుతున్నారు.

## తెలంగాణ కాంగ్రెస్‌లో ఆ లీడర్ హవా!



**నమస్తే హైదరాబాద్ :** "తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు అవుతుంది. గత పదేళ్ళు అధికారం లేక అష్టకష్టాలు పడ్డ కాంగ్రెస్ కేడర్‌కు అధికారంలోకి రాగానే రెట్టింపు ఉత్సాహం ఇచ్చింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా జులై 27వ తేదీతో తన పదవీ కాలం ముగిసినప్పటికీ, ఇప్పటివరకు హైకమాండ్ నూతన పీసీసీ అధ్యక్షుడిని నియమించలేదు. సీఎం రేవంత్ రెడ్డి పాలనపై దృష్టి పెట్టి పదేళ్లు అస్తవ్యస్తంగా తయారైన తెలంగాణను గాడిలో పెట్టడానికి తీవ్రంగా కష్టపడుతున్నారు. నిత్యం సచివాలయానికి అందుబాటులో ఉంటూ సహచర మంత్రులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ పాలనపై సీరియస్ గా దృష్టి పెట్టాడు.రేవంత్ రెడ్డి అపధర్మ పీసీసీ అధ్యక్షుడిగా అడపాదడప గాంధీభవన్‌లో పార్టీ కార్యక్రమాలకు హాజరవుతున్నారు. కానీ పూర్తిస్థాయిలో పాలన దృష్టి పెట్టి, పార్టీ కార్యక్రమాలకు సమయం కేటాయించలేకపోవడంతో పార్టీలో కొంత స్తబ్దత నెలకొంది. కేడర్ అయోమయంలో పడింది. ఈ నేపథ్యంలో పార్టీ చేరికలపై పార్టీ వ్యవహారాలపై ఇంచార్జ్ దీపాదాస్ మున్సీ పూర్తిగా పార్టీలో ఇన్వాల్వ్ అయి, గాంధీభవన్ అందుబాటులో ఉంటూ దూకుడుగా వ్యవహరిస్తోంది. మరొక వైపు కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకురా రావడానికి కష్టపడ్డ కార్యకర్తలు పరిస్థితి గందరగోళంగా తయారైంది, ఇంచార్జ్‌గా దీపదాస్ మున్సీ పార్టీ వ్యవహారాల్లో అనుకున్న దాని కంటే ఎక్కువ కలగజేసుకుని కష్టపడ్డ వారిని కాదని కేవలం గాంధీభవన్ చుట్టూ చక్కర్లు కొడుతున్న నేతలకే కార్పొరేషన్ పదవుల్లో ప్రియారిటీ దక్కుతుందని పార్టీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. సరైన కేడర్‌ను పట్టించుకోకపోవడంతో మొదటి నుంచి కష్టపడ్డ తమ పరిస్థితి ఏంటని ఆ నేతలు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దగ్గర తమ గోడు వెళ్లబోసుకుంటున్నారని, గాంధీభవన్ వర్గాలలో చర్చ జరుగుతుంది.

## వెల్లువెత్తుతున్న సాయం



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, సెప్టెంబర్ 5: వరద బాధితులను ఆదుకునేందుకు దాతల నుంచి సహాయం వెల్లువెత్తుతున్నది. గురువారం పలువురు దాతలు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి చెక్కులను అందజేశారు.ఎస్బీఐ ఉద్యోగులు తమ ఒకరోజు వేతనం రూ.5 కోట్లను విరాళంగా ప్రకటించారు. అరబిందో ఫార్మా రూ.5 కోట్లు అందజేసింది. విద్యుత్ ఉద్యోగులు ఒక రోజు వేతనం రూ. 15 కోట్లు విరాళంగా అందజేశారు. ఎంపీ బండి పార్థసారథి రెడ్డి కోటి రూపాయలు విరాళంగా అందజేశారు.

## తెలంగాణ నిరుద్యోగులకు ప్రభుత్వం తీపికబురు

**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ నిరుద్యోగులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీపికబురు వినిపించారు. ఇప్పటికే 11 వేల 62 పోస్టులతో డీఎస్సీ పరీక్ష నిర్వహించిన రేవంత్ రెడ్డి సర్కార్.. త్వరలోనే మరో డీఎస్సీ నిర్వహించనున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. ఉపాధ్యాయ దినోత్సవంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న భట్టి విక్రమార్క.. కీలక ప్రకటన చేశారు. త్వరలో.. 6 వేలకు పైగా పోస్టులతో మరో డీఎస్సీ పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించారు. ఇప్పటికే

2లో

## టాలీవుడ్‌లోనూ జస్టిస్ హేమ కమిటీ ప్రకంపనలు..



**నమస్తే హైదరాబాద్ :** జస్టిస్ హేమ కమిటీ నివేదిక సినిమా ఇండస్ట్రీలో ప్రకంపనలు రేపుతోంది. ముఖ్యంగా అద్భుతమై కళాత్మకమైన సినిమాలు తీస్తారన్న మలయాళ సినిమా ఇండస్ట్రీ ఈ నివేదికతో భారీ కుదుపునకు లోనైంది. సినిమా ఇండస్ట్రీలో తాము ఎదుర్కొన్న లైంగిక వేధింపులు, హింస గురించి ఒక్కొక్కరూ ధైర్యంగా బయటకు వచ్చి మాట్లాడుతున్నారు. దీంతో ఇతర ఇండస్ట్రీల్లోనూ జస్టిస్ హేమ కమిటీ తరహా విచారణ జరగాలని నటీమణులు కోరుతున్నారు. టాలీవుడ్ లోనూ ఇలాంటి కమిటీని ఏర్పాటు చేయాలని సమంతతో పాటు పలువురు నాయికలు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మా అధ్యక్షులు మంచు విష్ణు తెలంగాణ ప్రభుత్వానికి ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. తెలుగు సినిమా ఇండస్ట్రీలో పనిచేస్తున్న మహిళల భద్రత, రక్షణను మరింత మెరుగుపరచడం కోసం వారి తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ఒక ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు మంచు విష్ణు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల వేదికగా ఒక పోస్ట్ పెట్టారు. మా' అధ్యక్షుడిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీశాఖ మంత్రులకు నాదొక ప్రత్యేక విజ్ఞప్తి. తెలుగు చిత్ర పరిశ్రమలోని మహిళలకు రక్షణ, భద్రత మరింత మెరుగుపడేలా వారి తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ఓ కమిషన్ ఏర్పాటు చేయండి. కెమెరా ముందు వెనుక ప్రతి ఒక్కరికీ భద్రతతో కూడిన పరిస్థితులు ఉండాలన్న దానికి మేం చాలా ప్రాధాన్యం ఇస్తున్నాం. తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి 'మా' ఎప్పుడూ కట్టుబడి ఉంది. మహిళ భద్రత, సాధికారితకు ప్రతిరూపంలా నిలిపేందుకు తెలుగు సినిమా ఇండస్ట్రీలోని ప్రతి ఒక్కరి నుంచి సలహాలు, సూచనలను ఆహ్వానిస్తున్నాం' అని ఎక్స్ లో రాసుకొచ్చారు మంచు విష్ణు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ గా మారింది. మరి టాలీవుడ్ ఇండస్ట్రీలోని మహిళల భద్రతపై మంచు విష్ణు చేసిన విజ్ఞప్తిపై సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

## ఆ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మంచిపని చేశారు..



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రశంసలు కురిపించారు. విజయవాడ వరదలకు కారణమైన బుడమేరు గురించి మాట్లాడుతూ పవన్ కల్యాణ్.. హైడ్రా ప్రస్తావన తీసుకువచ్చారు. ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలను పరిరక్షించడమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన హైడ్రా అభినందనీయమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.. చెరువులను కాపాడే విషయంలో రేవంత్ రెడ్డి మంచిపని చేశారన్నారు. అక్రమ నిర్మాణాలనేవి లేకుంటే ఇలాంటి విపత్తులు రావని పవన్ కల్యాణ్ అన్నారు. హైడ్రా పెట్టి రేవంత్ మంచి పనిచేశారని.. అసలు అక్రమ నిర్మాణాలు జరగకుండా అడ్డుకుంటే ఎలాంటి సమస్యలు రాకుండా ఉంటాయన్నారు. అక్రమార్కులపై చర్యల కోసం హైడ్రా లాంటివి కచ్చితంగా ఉండాలన్నారు. ఇప్పటికే కట్టిన భవనాలకు పరిహారం ఇచ్చి కూల్చేయాలన్నారు. మరో ప్రభుత్వం వచ్చినా అడ్డగోలుగా కట్టకుండా.. బ్యూరోక్రసీని కట్టుదిట్టం చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరిగే సమయంలో కఠినంగా ఉండాలని.. అలా కాకుండా కట్టే సమయంలో సైలెంట్ గా ఉంటే ఇబ్బందులు తప్పవన్నారు పవన్.. ఇక, ఇళ్ల నిర్మాణాలు చేసే సమయంలో.. వెంచర్లు వేసే సమయంలో.. వీటిని అడ్డుకోవాలన్నారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఇప్పటికే కట్టిన నిర్మాణాలకు పరిహారం ఇచ్చి కూల్చివేయాలని.. మానవతా కోణంలో ఆలోచించాలని పవన్ సూచించారు.

## తెలంగాణ నిరుద్యోగులకు ప్రభుత్వం తీపికబురు

నిర్వహించిన డీఎస్సీ పరీక్ష ఫలితాలను మరో వారం రోజుల్లో విడుదల చేయనున్నట్టు వెల్లడించారు. మరోవైపు.. రాష్ట్రంలో 30 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామన్నారు. 45 వేల మంది టీచర్లను ట్రాన్స్‌ఫర్ చేశామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన ఇందిరమ్మ రాజ్యంలో మొదట ఉపాధ్యాయులకే ప్రాధాన్యం ఇచ్చామని డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు. విద్యావ్యవస్థలో ఏ మార్పులు వచ్చినా మొదట స్వాగతించేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అభ్యుదయభావంతో ఆలోచించినప్పుడే.. సమాజం మెరుగైన మార్గంలో పయణిస్తుందని వివరించారు. ఈ క్రమంలోనే.. తెలంగాణలో విద్యావ్యవస్థపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని చెప్పుకొచ్చారు. తెలంగాణలోని అమ్మ ఆదర్శ పాఠశాలలకు 667 కోట్ల రూపాయల నిధులు ఇచ్చామని భట్టి విక్రమార్క తెలిపారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఈ క్రమంలోనే.. విద్యార్థులకు మెరుగైన నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్టు భట్టి వివరించారు. ఈ యూనివర్సిటీలో విద్యార్థులకు బోధించేందుకు అవసరమైన సిలబస్‌ను.. ప్రభుత్వం, పారిశ్రామిక వేత్తలతో కూడిన సమన్వయ కమిటీ ద్వారా తయారు చేస్తున్నామని చెప్పుకొచ్చారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ మేడిపల్లి అధ్యక్షులుగా వేముల నాదం గౌడ్





మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లయన్స్ క్లబ్ ఆఫ్ మేడిపల్లి (పిఎంసి) నూతనంగా ఆవిర్భవించింది.సమాజ సేవే లక్ష్యంగా ఏర్పడిన లయన్స్ క్లబ్ ఆఫ్ మేడిపల్లి అధ్యక్షులుగా వేముల కేశవ నాదం గౌడ్ ఎన్నికయ్యారు. పీర్జాదిగూడలో నూతన క్లబ్ ఎక్స్టెన్షన్ చైర్మన్ లయన్ మర్యాల అశోక్, ఎంజెఎఫ్ కో ఎక్స్టెన్షన్ చైర్మన్ వై. సంజీవరెడ్డి, గైడింగ్ లయన్ కృష్ణ జీవన్ బజాజ్, లయన్ జి. ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఉపాధ్యక్షులుగా దాస నరసయ్య, వై. శారద గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పల్లె బాలరాజ్ గౌడ్, కోశాధికారిగా మరియాల సందీప్, సంయుక్త కార్యదర్శిగా వెంకటేష్ ఎన్నికయ్యారు. టీచర్స్ డే సందర్భంగా. లయన్స్ క్లబ్ ఆఫ్ మేడిపల్లి ఆధ్వర్యంలో రిటైర్డ్ టీచర్స్, జర్నలిస్టు, ఇతర సంఘ సేవకులను ఘనంగా సన్మానించడం జరిగింది.

## టీ హబ్ దాబా రెస్టారెంట్ ను ప్రారంభించిన మేయర్ అమర్ సింగ్



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ బుద్ధ నగర్ పరిధిలోని 40 ఫీట్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన "టీ హబ్ దాబా రెస్టారెంట్" ను మేయర్ అమర్ సింగ్ ప్రారంభించారు టీ హబ్ దాబా యాజమాన్యానికి మేయర్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కార్పొరేటర్ అనంత్ రెడ్డి,సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి,బోడిగే కృష్ణ,తూముకుంట్ల శ్రీధర్ రెడ్డి,సాయి,తవిటి ప్రశాంత్,సునీల్ బొట్టు మంచి,చింతల నరసింహారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం చేసిన మేయర్

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్ ): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటవ డివిజన్ కమలానగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని మేయర్ అమర్ సింగ్ ,డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ , ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు గా ఎన్నికైన మాధవి గారికి సన్మానం చేసి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిజేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ అనంతరెడ్డి,సీనియర్ నాయకులు పప్పుల అంజి రెడ్డి,తుముకుంట్ల శ్రీధర్ రెడ్డి,బొడిగె కృష్ణాగౌడ్,చింతల నర్సింహ రెడ్డి, బోటుమంచి సునీల్,సుక్క జైహిందర్ ,కాటపాక కుమార్,ప్రభాకర్ గౌడ్ వార్డు నాయకులు తవిటి ప్రశాంత్,కాటపాక భారత్ మరియు



మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ వేగంగా పూర్తి చేయాలి-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య





హనుమకొండ, సెప్టెంబర్ 5 (నమస్తే హైదరాబాద్) నిర్మాణంలో ఉన్న కాళోజీ కళాక్షేత్రం పనులలో ఏవైనా అదనపు పనులు ఉంటే వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. కళాక్షేత్రంలో నిర్మాణ పనులకు సంబంధించి పూర్తి చేయడంపై ఆయా శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులు పూర్తిచేసుకుని ప్రారంభోత్సవానికి అంతా సిద్ధంగా ఉంచాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమాజాన్ని గొప్పగా నిర్మించే శక్తి ఉపాధ్యాయులకే ఉంది



- ఎంపీ డా. కడియం కావ్య.
- ఉత్తమ గురువులను సత్కరించిన ఎంపీ

హనుమకొండ, సెప్టెంబర్ 5 (నమస్తే హైదరాబాద్) సమాజాన్ని గొప్పగా నిర్మించే శక్తి ఉపాధ్యాయులకు ఉందని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హల్ లో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు ముఖ్యఅతిథిగా హాజరై సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉత్తమ గురువులను ఎంపీ సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర ఎంతో గొప్పదని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. మంచి సమాజం రూపొందాలంటే విద్యతోనే సాధ్యమవుతుందన్నారు. ఆ విద్యను బోధించే ఉపాధ్యాయులు దైవంతో సమానమన్నారు. మన సంప్రదాయాలను, సంస్కృతి నైతిక విలువను బోధించేది ఉపాధ్యాయులే అని వెల్లడించారు. తల్లిదండ్రులతో కన్న ఎక్కువ సమయం విద్యార్థులు మీతోనే ఉంటారని వారు ఏ రంగంలో టాలెంట్ వుందో ముందు గుర్తించేది ఉపాధ్యాయులేనని తెలిపారు. చదువుతో పాటు విద్యార్థులను వారికి నచ్చిన రంగాల్లో ప్రోత్సహిస్తేనే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని పేర్కొన్నారు. విద్యార్థులకు కరోనా సమయం నుండి మొబైల్ వాడకం అధికమైందని అది తగ్గించే విధంగా ఉపాధ్యాయులు మోరల్ క్లాసెస్ నిర్వహించాలని సూచించారు. అంతేకాకుండా విద్యార్థులను మానసికంగా దృఢంగా తీర్చిదిద్దాలని అన్నారు. రాష్ట్రప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని అన్నారు. ప్రభుత్వ విద్య పటిష్టతే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, కార్పొరేటర్ మానస, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, %ఐజూ% వాసంతి,మరియు ఇతర ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


## ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి




మేడిపల్లి నమస్తే హైదరాబాద్: ఉపాధ్యాయ దినోత్సవం పునస్కరించుకొని పీర్జాదిగుడా మున్సిపల్ కార్పోరేషన్ మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొన్నారు డా,, సర్వేపల్లి రాధాక్రిష్ణన్ గారి జయంతి సందర్భంగా చిత్రపటానికి కార్పొరేట ర్ హరి శంకర్ రెడ్డి పూల మాల వేసి,ప్రైమరీ,హైస్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరికి పూలబొకే అందించి శాలువాతో సన్మానించి ఉపాధ్యాయుల పట్ల తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని కొనియాడారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఎం కృష్ణయ్య ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులైన శ్రీమతి మంజుల గారి కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం పాఠశాలలోని విద్యా వాలంటరిలకు కార్పొరేటర్ సాలరీ లను ప్రధానోపాధ్యాయులు సత్య ప్రసాద్ సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు అంజి రెడ్డి కాలనీవాసులు రవీందర్ చారి మధు రవీందర్ యాదవ్ భాను ప్రకాష్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే ప్రతిష్టించాలి- ముల్లి పావని జంగయ్య

ఘట్కేసర్ సెప్టెంబర్ 5 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని, ఎన్ ఎఫ్ సి నగర్ లో ఆదిలీల ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీవాణి చందేల్ ఆధ్వర్యంలో 100 మందికి ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, స్థానిక కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మైపాల్ గౌడ్, కౌన్సిలర్ సల్లూరి నాగ జ్యోతిలు విచ్చేసి ఉచిత మట్టి గణేషుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మట్టి వినాయకులు వాడి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని, ప్రజలతో పాటు పర్యావరణాన్ని రక్షించుకునే భాధ్యత అందరిపై ఉందన్నారు. మట్టి వినాయకులనే మాత్రమే పూజించాలన్న నినాదాన్ని ప్రజల్లోకి తీసుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో ఎన్ఎఫ్ సి నగర్ 2 వార్డు అధ్యక్షులు యాదగిరిరావు, ఎన్ ఎఫ్ సి నగర్ మహిళా నాయకురాలు మమతా శర్మ , ఆదిలీల ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి నల్ల నాగేంద్రరావు, భబితారాణి, గజానంద్, బాల్రెడ్డి, నల్ల శివ తదితరులు పాల్గొన్నారు

## దక్షిణ మధ్య రైల్వే భారత్ స్కౌట్స్ %డ% గైడ్స్ అధ్వర్యంలో స్కౌట్ విద్యార్థి కి ఆర్థిక సహాయం



కాజీపేట, సెప్టెంబర్ 5( నమస్తే హైదరాబాద్ ) దక్షిణ మధ్య రైల్వే భారత్ స్కౌట్స్ %డ% గైడ్స్ సికింద్రాబాద్ డివిజన్ కాజీపేట స్కౌట్ (కబ్) విద్యార్థి ఇటీవల ప్రమాదానికి గురైన మడికొండ గ్రామానికి చెందిన కొలిపాక మనోభి రామ్ కోతుల భయం తో బిల్డింగ్ నుండి క్రిందికి దూకినాడు ఆతనిని చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని అమీర్‌పేట్‌లోని వెల్‌నెస్ ఆసుపత్రికి తరలించినారు నిరుపేద కుటుంబానికి చెందిన తల్లిదండ్రులు అపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న తరుణం లో దక్షిణ మధ్య రైల్వే భారత్ స్కౌట్స్ %డ% గైడ్స్ సికింద్రాబాద్ డివిజన్ ఆద్వర్యం లో మనోభి రామ్ చికిత్స నిమిత్తం రూ. 1,21, 800/- లను ఆర్గనేషన్ ద్వారా ఆర్థిక సహాయం చేసారు మరియు నవద్వీప ఛారిటబుల్ ఫౌండేషన్ తరపున రూ. 20,000/- చెక్కును అందజేశారు స్కౌట్ (కబ్) విద్యార్థి మనోభి రామ్ చిన్నారికి చికిత్స కోసం సహాయం చేయడానికి ముందుకు వచ్చి విరాళాలు సేకరించి తమ కుటుంబానికి అందించిన దక్షిణ మధ్య భారత్ స్కౌట్స్ %డ% గైడ్స్ సంస్థ వారికి మనోభి రామ్ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేసారు ప్రస్తుతం బాలుడు హన్మకొండ లోని హాజారే హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు ఈ కార్యక్రమంలో పొన్నాల సురేష్ బాబు, డానీయల్, రాజేష్, పి ఎస్ రావు, మంజుల వాణి, %వీ%.ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు

## డిగ్రీ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలి.

### కెయు పరిపాలన భవనం ముందు విద్యార్థుల ధర్నా.

హనుమకొండ, సెప్టెంబర్ 5 (నమస్తే హైదరాబాద్) కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాలల విద్యార్థులు వందల సంఖ్యలో గురువారం యూనివర్సిటీని పరిపాలన భవనం ముందు నిరసన తెలిపారు. డిగ్రీ విద్యార్థులకు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలని, డిటెన్షన్ విధానాన్ని ఎత్తివేయాలని అలాగే పరీక్షలు రాసిన ముప్పై రోజులలో ఫలితాలు విడుదల చేయాలనే డిమాండ్లతో కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా డిగ్రీ విద్యార్థులు ఉప్పుల శివ, శరత్,రాహుల్ శివలు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలలకు ఆ యూనివర్సిటీ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తుందిని అలాగే పరీక్షలు రాసిన ముప్పై రోజులలోపే ఫలితాలు వీడుదల చేస్తుంది. కానీ, కాకతీయ యూనివర్సిటీలో ఆ విధంగా జరగడం లేదని, అధికారుల నిర్లక్ష్యం వలన చాలామంది విద్యార్థులు పలు ప్రవేశ పరీక్షలకు అర్హత సాధించలేకపోతున్నారన్నారు. అలాగే సెంట్రల్ యూనివర్సిటీల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు కాకతీయ యూనివర్సిటీ ఫలితాలు ఆలస్యంగా ఇవ్వడంతో చాలా మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన ఫలితాలు లేటుగా రావడం వలన చాలా మంది విద్యార్థులు



నష్టపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే డిటెన్షన్ విధానం వలన చాలా మంది విద్యార్థులు డిటెండ్ అయ్యారు కావున వారు చదువులకు దూరం కాకుండా ఆయా విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థులు రిజిస్ట్రార్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. విద్యార్థుల సమస్యలపై స్టాండింగ్ కమిటీలో చర్చించి విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మేయర్ అమర్ సింగ్



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోహా ఏర్పాటుచేసిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో మేయర్ అమర్ సింగ్,డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,స్థానిక కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులకు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం మరియు మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ పథకాలపై మరియు అంటూ వ్యాధుల నివారణ పై కళాకారులచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళలు, విద్యార్థిని,విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన బాలగోని వెంకటేష్ గౌడ్

ఘట్కేసర్ సెప్టెంబర్ 5 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్, రాజీవ్ గృహకల్పలో, స్థానిక 10 వార్డ్ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్, వార్డులో జరుగుతున్న సిసి రోడ్డు పనులు అదేవిధంగా మహిళలకు భవన నిర్మాణ పనులను పరిశీలించి వాటి గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వార్డులో అభివృద్ధి చేయాలని ఆలోచనతో, వార్డులో ఉన్న ప్రకాష్ రావు నగర్ లో రోడ్లు సరిగా లేక ప్రజలు ఇబ్బంది పడుతుంటే దాని నిమిత్తమై మంజూరైన నిధులతో సిసి రోడ్ల నిర్మాణ పనులు జరుగుతుంటే వాటిని పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో యు. వెంకటేష్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



## లిక్కర్ కేసులో పట్టబడిన మద్యంను ధ్వంసం చేసిన జిల్లా అధికారులు



నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 5) సూర్యాపేట జిల్లా ఎస్పీ, ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నాగారం పోలీస్ స్టేషన్ యందు బుధవారం 2023, 2024 సంవత్సరములకు గాను నమోదు అయిన 36 లిక్కర్ కేసుల యందు పట్టుబడిన 243 లీటర్ల మద్యం మరియు బీర్లను జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మణ్ నాయక్, తుంగతుర్తి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రజిత, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ మూర్తి, టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ మల్లేష్, నాగారం ఎస్ఐ ఐలయ్య, ఎఎస్ఐ వెంకటరాములు సమక్షంలో ధ్వంసం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైటర్ శేఖర్ కానిస్టేబుల్ నారాయణ రెడ్డి, ఎల్లయ్య, మధ్యవర్తులు వెంకన్న, తిరుపతి పాల్గొన్నారు.

## వరద ముంపు బాధితులను ఆదుకున్న తెలంగాణ కమ్మ సేవా సంఘాల సమాఖ్య



నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి): తెలంగాణ కమ్మ సేవా సంఘాల సమాఖ్య ఆపన్నులకు తన వంతు చేయూతనిచ్చి ఆదుకుంది. ఖమ్మం వరద ముంపు బాధితులకు పెద్ద ఎత్తున ఆహార పదార్థాలు దుప్పట్లను పంపిణీ చేసింది సమాఖ్య హైదరాబాద్ వరంగల్ శాఖల ఆధ్వర్యంలో వరద ముంపుకు గురైన ఖమ్మం పద్మావతి కాలనీ లోని వెయ్యి మంది బాధితులకు వారం రోజులకు సరిపడా 16 రకాల నిత్యవసర వస్తువులతోపాటు దుప్పట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎప్పుడు ఆపదలో ఉన్నా సత్వరమే స్పందించి అవసరమైన సహాయాన్ని అందించడంలో కమ్మ సంఘం ముందుంటుందన్నారు అందులో భాగంగానే ఈరోజు ఖమ్మం ప్రాంత ప్రజలకు ఈ సహాయం అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు బొడ్డు రవిశంకర్ ప్రసాద్ ప్రధాన కార్యదర్శి ఎస్ వి కృష్ణ ప్రసాద్ ట్రెజరర్ రత్నాకర్ ఖమ్మం మేయర్ పునుకొల్లు రజిత బిక్కసాని నాగేశ్వరరావు స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు

## సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### చేపూరి కృష్ణయ్య... శ్రీ విద్యా భారతి పాఠశాల కరస్పాండెంట్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 5: సమాజ నిర్మాణములో ఉపాధ్యాయులు పోషిస్తున్న పాత్ర కీలకమైనదని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ చేపూరి కృష్ణయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి భారత రాష్ట్రపతి పదవి వరకు అంచలంచలుగా ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం నేటి ఉపాధ్యాయులకు మార్గదర్శకం అన్నారు. ఉపాధ్యాయుడు విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారు ఎంచుకున్న రంగంలో రాణించేలా ఉపాధ్యాయులు చేస్తున్న కృషి మరువలేనిది అన్నారు నేడు సమాజంలో ఇంజనీర్లను డాక్టర్లను శాస్త్రవేత్తలను మేధావి వర్గాలను తరగతి గదులలో తయారు చేస్తున్న ఘనత ఉపాధ్యాయులకు మాత్రమే దక్కిందన్నారు. ఈ మేరకు పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి మల్లయ్య డైరెక్టర్లు కోట వెంకట గోపాల్, ఎండి నజీర్ తో పాటు ఉపాధ్యాయులు లింగమూర్తి, అంబటి రమేష్ ,ఈరోజి, సురేష్ ,సరిత, స్వప్న ,మున్ని ,అనిత, సునీత, రాధ, ఉమ తదితరులు పాల్గొన్నారు.


## నిషేధిత గుట్కా ప్యాకెట్ల స్వాధీనం కేసు నమోదు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన నవీన్ ఇంటిదగ్గర నిల్వ ఉంచిన సుమారు 19.000 వేల విలువ గల ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లు ఉన్నందున విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై సృజన్ కుమార్ గుట్కా ప్యాకెట్లను పట్టుకొని అతనిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సృజన్ మాట్లాడుతూ, ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గుట్కా గంజాయి అమ్మితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.


## కేశవపురం గ్రామంలో వైద్య శిబిరం



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 5: గడచిన నాలుగైదు రోజులలో కురిసిన వర్షాల వల్ల తుంగతుర్తి మండల పరిధిలోని కేశవపురం గ్రామంలోపై అధికారుల ఆదేశానుసారం వర్షాల కారణంగా వెలుగు పల్లి నుండి కేశవపురం వెళ్లాలంటే బంధం వాగు నుండి రవాణా సౌకర్యం లేకపోయినా కేశవపురం గ్రామంలో వైద్య సౌకర్యాలకు ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలకు రావులపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లింగమూర్తి ఆధ్వర్యం లో సిబ్బంది ట్రాక్టర్ మీద బంధం వాళ్ళను దాటుకొని కేశవాపురం గ్రామంలో గురువారం వర్షాల కారణంగా నిల్వనీరు వల్ల, కలుషిత నీరు వలన, ఇంటింటి ఫీవర్ సర్వే చేసి, జ్వరంతో బాధపడుతున్న వారికి, మరియు చిరు వ్యాధులకు మెడికల్ క్యాంపు నిర్వహించి గ్రామ ప్రజలకు మందుల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమన్న , ఏ ఎన్ ఎం లు రజిత, నాగలక్ష్మి, ఆషా కార్యకర్తలు, మెరమ్మ, అంగన్వాడి టీచర్ అల్వాల సంగీత, గ్రమ సిబ్బంది చాగంటి అవిలయ్య , మిర్యాల ఓం ప్రకాష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టీజీపీఎస్సీ గ్రూప్ 4 తుది ఫలితాలపై హైకోర్టు స్టే.. కారణం ఇదే



హైదరాబాద్, సెప్టెంబర్ 5: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రూప్-4 పోస్టుల భర్తీ ప్రక్రియకు సంబంధించి రాష్ట్ర హైకోర్టు కీలక ప్రకటన చేసింది. తుది తీర్పుకు లోబడి ఎంపిక ప్రక్రియ ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక రిజర్వేషన్ల కల్పనపై 10 రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కాగా తెలంగాణలో టీజీపీఎస్సీ గ్రూప్ 4 పోస్టుల భర్తీకి సంబంధించి 2022 డిసెంబరులో నోటిఫికేషన్ జారీ అయిన సంగతి తెలిసిందే. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 8,180 పోస్టులను భర్తీ చేయనున్నారు.ఇప్పటికే 1:3 నిష్పత్తిలో జనరల్ మెరిట్ జాబితా కూడా విడుదల చేయగా.. వారందరికీ ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తి చేసింది. అయితే ఈ నోటిఫికేషన్‌లో ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించకపోవడంపై సూర్యాపేట జిల్లాకు చెందిన దేవత్ శ్రీను, దేవత్ తనుశ్రీతో పాటు మరో ముగ్గురు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం బుధవారం (సెప్టెంబర్ 4) విచారణ చేపట్టింది.

# ప్రాణాంతక వెస్ట్ నైల్ వైరస్ వ్యాప్తి..



సమస్త మానవాళిపై వైరస్ లు పగబట్టినట్లు ఉన్నాయి. కరోనా వైరస్ వెలుగులోకి వచ్చింది మొదలు.. గత నాలుగేళ్ల నుంచి ఒక వైరస్ తర్వాత ఒకటి మేమున్నామంటూ మళ్ళీ వెలుగులోకి వచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. రకరకాల వైరస్ లు సోకి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కరోనా వైరస్ సృష్టించిన విధ్వంసం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ప్రపంచాన్ని ఇప్పుడు రెండు వైరస్ లు వణికిస్తున్నాయి. అయితే స్పానిష్ లో వెస్ట్ నైల్ వైరస్ ను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలంటూ ప్రజలు నిరసన చేశారు. ఈ వేసవిలో దక్షిణ స్పానిష్ ప్రావిన్స్‌లో ఐదుగురు ప్రాణాలను బలిగొన్న వెస్ట్ నైల్ వైరస్ నివారణ కోసం బలమైన చర్య తీసుకోవాలని సెవిల్లెలోని నివాసితులు నిరసనను నిర్వహించారు. ఈ వెస్ట్ నైల్ వైరస్ (%ఔచీఎ%) సాధారణంగా దోమల ద్వారా వ్యాపిస్తుంది. ఈ వైరస్ ఉన్న పక్షులను దోమలు కుట్టిన తర్వాత ఆ దోమ మనుషులకు కుడితే ఈ వ్యాధి మానవులకు వ్యాపిస్తుంది. చాలా అరుదుగా ఈ వైరస్ రక్తమార్పిడి, అవయవ మార్పిడి లేదా గర్భం, ప్రసవం లేదా తల్లిపాలు ఇచ్చే సమయంలో తల్లి నుండి బిడ్డకు వ్యాపిస్తుంది, అయితే ఇది నేరుగా ఒకరి నుంచి మరొకరి వ్యాపించదు. సెవిల్లె సమీపంలోని దిగువ గ్వాడల్‌క్వివిర్ వ్యాలీ ప్రాంతం మరణించిన వారితో సహా మొత్తం 61 ఈ వెస్ట్ నైల్ వైరస్ కేసులు నమోదయ్యాయి. ఈ సంవత్సరం ఈ వెస్ట్ నైల్ వైరస్ వ్యాప్తి అనూహ్యంగా తీవ్రంగా ఉంది. 2020 తర్వాత రెండవ అత్యధిక వైరస్ బాధితులు నమోదయ్యారు. 76 వెస్ట్ నైల్ వైరస్ కేసులు నమోదు కాగా ఎనిమిది మంది మరణించినట్లు %దీదీజ% నివేదిక తెలిపింది. నైల్ వైరస్ అరికట్టేందుకు మరింత చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం సాయంత్రం సెవిల్లేలోని ఇస్లా మేయర్‌లో నిరసన ప్రదర్శన జరిగింది. నైల్ వైరస్ వ్యాప్తిని నిరోధించాలంటూ నినదించారు. ఈ వైరస్‌ను విజృంభించకుండా అధికారులు తమ ప్రయత్నాలను తీవ్రతరం చేయాలని కోరారు. ప్రజల నిరసనపై అండలూసియన్ ప్రాంతీయ ప్రభుత్వం స్పందిస్తూ ప్రజలు ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. వైరస్ వ్యాప్తిని ఎదుర్కోవడానికి ప్రావిన్సులు, మునిసిపాలిటీల మధ్య సహకారాన్ని బలోపేతం చేస్తామని వెల్లడించింది. ఈ వేసవిలో నైలు వైరస్ బారిన పడిన 86 ఏళ్ల వృద్ధురాలు గ్రెనడా రొమెరో రూయిజ్ బంధువులు స్థానిక అధికారులపై తమ ఆగ్రహం వ్యాప్తం చేస్తూ అధికారుల పనీరుపై నిరాశను వ్యక్తం చేశారు. సమీపంలోని వరి పొలాల్లో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోని అధికారులను ఈ వైరస్ వ్యాప్తికి బాధ్యులుగా ప్రజలు చెబుతున్నారు. వైరస్ వ్యాప్తిలో అధికారులు పాత్ర పోషించించారని ఆరోపిస్తున్నారు.గ్వాడల్‌క్వివిర్ లోయలోని విస్తారమైన చిత్తడి నేలలు, వరి పొలాలు దోమలకు అనువైన సంతానోత్పత్తి స్థలాలని కనుక ఇక్కడ దోమలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎందుకంటే దోమలు.. వెస్ట్ నైల్ వైరస్‌ను పక్షుల నుంచి మానవులకు, యు ఇతర క్షీరదాలకు ప్రసారం చేస్తాయని చెబుతున్నారు.స్పానిష్ నేషనల్ రీసెర్చ్ కౌన్సిల్ (%జూ×జ%) , డోనానా బయోలాజికల్ స్టేషన్‌లోని పరిశోధకుడు జోర్డి ఫిగ్యురోలా ఈ సంవత్సరం ఈ వైరస్ వ్యాప్తికి శీతాకాలం, వసంతకాలం కారణమని పేర్కొన్నారు. అంతేకాదు ఈ వైరస్ వ్యాప్తి కొనసాగే అవకాశం ఉందని ఫిగ్యురోలా హెచ్చరించారు.పశ్చిమ స్పానిష్ ప్రాంతం ఎక్స్‌ట్రీమదురాలో 17 వెస్ట్ నైల్ వైరస్ కేసులు నమోదయ్యాయి. సుమారు 20% కేసులు తలనొప్పి, అధిక జ్వరం, చర్మంపై దద్దుర్లు వంటి తీవ్రమైన లక్షణాలను కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. అరుదైన సందర్భాల్లో ఈ వెస్ట్ నైల్ వైరస్ ప్రాణాంతకం కావచ్చు. ముఖ్యంగా వృద్ధులలో.. 5% కంటే తక్కువ కేసులను ప్రభావితం చేస్తుంది. వ్యాప్తిని ఎదుర్కోవడానికి, నిపుణులు త్రిముఖ విధానాన్ని సూచిస్తున్నారు.దోమల వృద్ధిని నిరోధించడానికి నిటి నిల్వను తొలగించడం, పర్యావరణ అనుకూల లార్విసైడ్లను ఉపయోగించడం. సంక్రమణ ప్రమాదాన్ని తగ్గించడానికి వ్యక్తిగత రక్షణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించడం.

# ఆ పథకాల్లో పెట్టుబడితో రాబడి వరద..



మహిళా సాధికారత కోసం భారత ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టింది. గత సంవత్సరం బడ్జెట్‌లో మహిళా పెట్టుబడిదారులు, ఆడపిల్లల కోసం మహిళా సమ్మాన్ పథకం ప్రారంభించారు. బేటీ బచావో బేటీ పఢావో ప్రచారంలో భాగంగా సుకన్య సమృద్ధి 2015లో ప్రారంభించబడింది, ముఖ్యంగా ఆడపిల్లల కోసం కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రత్యేక పథకాలు అందుబాటులో ఉంచాయి. అయితే ఆయా పథకాల్లో పెట్టుబడితో ఇతర పథకాలతో పోలిస్తే అధిక వడ్డీ వస్తుంది. అందువల్ల పెట్టుబడి పెట్టే ఆయా పథకాల గురించి కూడా తెలుసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మహిళలకు మాత్రమే అందుబాటులో ఉన్న వివిధ ప్రభుత్వ పథకాల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.


మాఝీ లడకీ బహిన్ యోజన

మహారాష్ట్రలోని మహిళా నివాసితుల కోసం మాఝీ లడ్కీ బహిన్ యోజన ఆగస్టులో ప్రారంభించారు. ఈ పథకంలో నవంబర్ 2024 పెట్టుబడి పెట్టవచ్చు. అయితే మహారాష్ట్రకు చెందిన మహిళలు మాత్రమే ఈ పథకం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. వారి వయస్సు 21 నుండి 65 సంవత్సరాల మధ్య ఉండాలి. దరఖాస్తుదారు తప్పనిసరిగా ఏదైనా బ్యాంకులో వారి పేరుపై బ్యాంకు ఖాతా కలిగి ఉండాలి. దరఖాస్తుదారుల కుటుంబ ఆదాయం రూ. 2.5 లక్షలకు మించకూడదు.

మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్

మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2023 నుంచి అమల్లోకి తీసుకుని వచ్చింది. భారతదేశంలోని మహిళల్లో పొదుపు అలవాటును పెంపొందించడం ఈ పథకాన్ని రూపొందించారు. ఈ పథకంలో వయస్సుతో సంబంధం లేకుండా మహిళలంతా పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకం వార్షిక వడ్డీ రేటు 7.5 శాతంగా ఉంది. అలాగే వడ్డీని త్రైమాసికానికి కలిపి ఖాతాలో జమ చేస్తారు. ఖాతా మూసివేత/ముందస్తు మూసివేత/పాక్షిక ఉపసంహరణ సమయంలో అర్హత మేరకు వడ్డీ చెల్లిస్తారు.

## ఏం మార్లేదు.. మళ్లీ బ్యాటర్లకు ఫ్లయింగ్ కిస్‌లు ఇచ్చిన హర్షిత్ రాణా..



దేశవాళీ ప్రీమియర్ టోర్నీ దులీప్ ట్రోఫీ గురువారం (సెప్టెంబర్ 05) ప్రారంభమైంది. తొలిరోజు 2 మ్యాచ్‌లు జరిగాయి. తొలి మ్యాచ్‌లో భారత్ ఎ జట్టు భారత్ బి జట్టుతో తలపడుతోంది. బెంగళూరులోని ఎం చిన్నస్వామి స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతోంది. రెండో మ్యాచ్‌లో ఇండియా సి జట్టు భారత్ డి జట్టుతో పోటీ పడుతోంది. అనంతపురం రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ స్టేడియం ఈ మ్యాచ్ కు వేదికైంది. ఇండియా సి, ఇండియా డి మధ్య జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఇండియా డి తొలి ఇన్నింగ్స్‌లో 164 పరుగులకు ఆలౌటైంది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇండియా సి జట్టు కూడా తడబడింది.సాయి సుదర్శన్ 7 పరుగులు, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ 19 బంతుల్లో 5 పరుగులు చేసి పెవిలియన్ చేరారు. భారత్ సి జట్టు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా బౌలింగ్ లో శ్రీకర్ భరత్ క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. అంతకు ముందు రానా సాయి సుదర్శన్ ను కూడా పెవిలియన్ పంపించాడు. అయితే రుతురాజ్ వికెట్ పడగొట్టిన తర్వాత, హర్షిత్ రాణా మైదానంలో అతనికి ఫ్లయింగ్ కిస్ ఇచ్చి సంబరాలు చేసుకున్నాడు. దీనికి సంబంధించిన ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నిజానికి హర్షిత్ రాణా ఇలా ఫ్లయింగ్ కిస్ లు ఇచ్చి నిషేధానికి గురికావడం ఇదేమీ మొదటి సారి కాదు. గతంలో %ఖూా% 2024 సందర్భంగా, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనింగ్ బ్యాటర్ మయాంక్ అగర్వాల్ ను ఔట్ చేసి హర్షిత్ రానా పెవిలియన్ దారి చూపించాడు. అనంతరం ఫ్లయింగ్ కిస్ ఇచ్చి సంబరాలు చేసుకున్నారు. దీంతో రాణాకు మ్యాచ్ ఫీజులో 60 శాతం జరిమానా విధించారు. ఆ తర్వాత కూడా తన పంథాను మార్చుకోలేదు హర్షిత్. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ అదే ఫ్లయింగ్ కిస్ సెలబ్రేషన్స్ ను పునరావృతం చేశాడు. దీంతో ఈసారి రానాపై ఒక మ్యాచ్ నిషేధం పడింది. అంతేకాకుండా మ్యాచ్ ఫీజులో 100 శాతం జరిమానా కూడా విధించారు. అయితే ఇన్నీ జరిమానాలు, శిక్షలు పడినా రానా ఇప్పుడు మళ్లీ అదే తప్పు చేసాడు. కనుక రానా ఈ చర్యను బీసీసీఐ సీరియస్‌గా తీసుకుంటే అతడికి మళ్లీ శిక్ష పడే అవకాశాలున్నాయి.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..